RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

22 అక్టోబర్ 2022

శనివారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :234
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## డీఏవీ స్కూల్ గుర్తింపును రద్దు చేయండి



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎల్‌కేజీ బాలికపై లైంగిక వేధింపులకు కారణమైన బంజారాహిల్స్ లోని బీఎస్‌డి డీఏవీ పాఠశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేలా పక్కనే ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు- చేయాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసే బాధ్యత పూర్తిగా డీఈవోదేనని స్పష్టం చేశారు.
ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యలను ప్రభుత్వానికి సూచించేందుకు విద్యా శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో

వివరాలు 2లో..

# రాజగోపాల్ రెడ్డికి ఓటు వేయండి..

### సోషల్ మీడియాలో వైరల్ గా మారిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆడియో

- ఈ ఎన్నికల్లో పార్టీలను చూడొద్దని నేతలకు వెంకట్ రెడ్డి సూచన
- ఏ ఇబ్బంది వచ్చినా తాను చూసుకుంటానని భరోసా
- ఈ దెబ్బతో తాను పీసీసీ చీఫ్ ను అవుతానన్న భువనగిరి ఎంపీ
- పాదయాత్ర చేపట్టి సీఎంను అవుతానని వెల్లడి ఆడియోపై స్పందించని వైనం
- కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియా టూర్ వెళ్లినట్లు సమాచారం



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి చెందిన ఓ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రాజగోపాల్ రెడ్డి ఇటు కాంగ్రెస్ పార్టీతో పాటు అటు మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కారణంగానే ఈ ఎన్నిక జరుగుతున్న సంగతి తెలిసిందే.
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇప్పటిదాకా ప్రచారానికి హాజరు కాని... వెంకట్ రెడ్డి... తాజాగా తన సోదరుడు రాజగోపాల్ రెడ్డికే ఓటు వేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు చెప్పారట. ఫోన్లలో జరిగిన ఈ సంభాషణకు చెందిన వీడియోనే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సదరు ఆడియోలో పలువురు కాంగ్రెస్ నేతలతో వెంకట్ రెడ్డి మాట్లాడారు. పార్టీలను పక్కనపెట్టి రాజగోపాల్ రెడ్డికే ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ వ్యవహారంలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తానే చూసుకుంటానని కూడా ఆయన హామీ ఇచ్చారు.అలాగే, ఈ దెబ్బతో తాను పీసీసీ చీఫ్ ను అవుతానని కూడా అన్నారు. రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టి పార్టీని అధికారంలోకి తీసుకువస్తానని, రాష్ట్రానికి సీఎంను కూడా అవుతానని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఆడియోపై ఇప్పటిదాకా వెంకట్ రెడ్డి స్పందించలేదు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి ఆయన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినట్లుగా సమాచారం. మరో 10 రోజుల పాటు ఆయన ఆస్ట్రేలియాలోనే ఉంటారని తెలుస్తోంది.





వివరాలు 2లో..

### యాదాద్రి తీసుకెళ్లి ఓటర్లతో ప్రమాణాలు...

## టీఆర్ఎస్ పై కేసుకు ఈసీ ఆదేశం

- 300 మందిని యాదాద్రి తరలించిన టీఆర్ఎస్ నేతలు
- కారు గుర్తుకే ఓటేస్తామంటూ ఓటర్లతో ప్రమాణం చేయించిన వైనం
- వీడియో ఫుటేజీలు లభ్యం కావడంతో కేసు నమోదుకు ఈసీ ఆదేశం

## విద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): విద్వేషపూరిత ప్రసంగాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫిర్యాదుల కోసం ఎదురుచూడకుండా ద్వేషపూరిత ప్రసంగాల కేసుల్లో స్వతహాగా చర్యలు తీసుకోవాలని మూడు రాష్ట్ర ప్రభుత్వాలను, పోలీసు అధికారులను ఆదేశించింది. దేశంలో కొంతమంది చేస్తున్న విద్వేషపూరిత ప్రసంగాలపై ఆందోళన వ్యక్తం చేసింది. ద్వేషపూరిత ప్రసంగాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ పోలీసులకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర పరిధిలో ద్వేషపూరిత ఘటనలపై తీసుకున్న చర్యలపై నివేదికలు దాఖలు చేయాలని మూడు రాష్ట్రాల పోలీసులను కోరింది. ఇలాంటి తరహా కేసుల విషయంలో చర్యలు తీసుకోవడంలో విఫలమైతే తప్పు చేసిన అధికారులపైనా

వివరాలు 2లో..

### చేనేత - జౌళి శాఖకు రూ. 5752కోట్లు కేటాయించాం..



హైదరాబాద్(శుభ తెలంగాణ): చేనేత-జౌళి శాఖకు రూ.5752కోట్లు కేటాయించామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో నిర్వహించిన పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగిస్తూ౹శా% వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద రంగం చేనేత, జౌళి రంగం అని కేటీఆర్ తెలిపారు. ఆనాడు మీ కష్టాలను అర్థం చేసుకుని, 2014లో ప్రభుత్వం

వివరాలు 2లో..

## కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరిన స్వామి గౌడ్, దాసోజు శ్రవణ్

- బీజేపీకి రాజీనామా ప్రకటించిన దాసోజు, స్వామి గౌడ్
- గంటల వ్యవధిలోనే ఆ పార్టీకి రాజీనామాలు చేసిన వైనం
- ప్రగతి భవన్ లో సందడి వాతావరణంలో టీఆర్ఎస్ లోకి చేరిక



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీజేపీకి రాజీనామా చేసిన స్వామి గౌడ్, దాసోజు శ్రవణ్ లు శుక్రవారం సాయంత్రం టీఆర్ఎస్ లో చేరారు. ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇద్దరు కీలక నేతలు ఒకేసారి పార్టీలో చేరడంతో టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. టీఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో ప్రగతి భవన్ మారుమోగింది.స్వామి గౌడ్ తో పాటు దాసోజు శ్రవణ్ కూడా శుక్రవారమే బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. టీఆర్ఎస్ తోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన స్వామి గౌడ్.. 2020లో ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. అయితే బీజేపీ తీరు నచ్చని క్రమంలో బీజేపీకి రాజీనామా చేసిన ఆయన

వివరాలు 2లో..

## ఏడ్చే మగాడిని... కాంగ్రెస్ వారిని నమ్మవదు

- రాజగోపాల్ రెడ్డికి ఓటేయాలంటూ కాంగ్రెస్ నేతలకు ఫోన్ చేసిన వెంకట్ రెడ్డి
- వైరల్ గా మారిన ఆడియోపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి
- తన సోదరుడిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- టీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కయిందని ఆరోపణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం వైరి వర్గాలపై పదునైన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. ఈ కారణంగానే మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిటందే.రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ను వీడినా... ఆయన సోదరుడు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ లోనే కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఉప ఎన్నికల్లో పార్టీలను పక్కనపెట్టి తన సోదరుడు రాజగోపాల్ రెడ్డికి ఓటేయాలంటూ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు ఫోన్లు చేశారు. ఈ ఫోన్ కాల్ ఆడియో బయటకు వచ్చేసి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై వెంకట్ రెడ్డి స్పందించకున్నా... రాజగోపాల్ రెడ్డి మాత్రం స్పందించారు.తన సోదరుడు వెంకట్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డ రాజగోపాల్ రెడ్డి... తన సోదరుడు ప్రజల కోసం కష్టపడే వ్యక్తి అన్నారు. టీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కయిందని

వివరాలు 2లో..

### తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో కలకలం...

## చెత్తలో 3 తుపాకులు లభ్యం

- శాసన మండలి భవనాన్ని ఆనుకుని ఉన్న జూబ్లీ హాల్
- జూబ్లీ హాల్ పరిసరాలను శుభ్రం చేస్తుండగా కనిపించిన తపాకులు
- చెట్ల పొదల్లో ఓ తపంచా, 2 కంట్రీమేడ్ రివాల్వర్లు లభ్యం
- తుపాకులను స్వాధీనం చేసుకున్న సైఫాబాద్ పోలీసులు






వివరాలు 2లో..

## దాసోజు శ్రవణ్ ఒక డైనమిక్ లీడర్

- బీజేపీకి రాజీనామా చేసిన దాసోజు శ్రవణ్
- శ్రవణ్ నిజమైన తెలంగాణ వాది అని పేర్కొన్న పవన్
- ఏ పార్టీలో ఉన్నా తెలంగాణ కోసమే పనిచేశాడని ప్రశంస
- కంగ్రాచ్యులేషన్స్ అంటూ ప్రకటన



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ నేత దాసోజు శ్రవణ్ బీజేపీకి గుడ్ బై చెప్పడం తెలిసిందే. పార్టీలో పరిణామాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన తన రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ కు పంపించారు. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. దాసోజు

వివరాలు 2లో..

## ఎన్నికల కోడ్ వల్ల పీఆర్సీ ఇవ్వలేకపోతున్నాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆర్టీసీలో పీఆర్సీ డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉందని.. కానీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఇవ్వలేకపోతున్నామని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. ఇప్పటికే కార్మికులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. వచ్చే ఆదాయం బకాయిలకే సరిపోతోందన్నారు. కొత్త బస్సులు వచ్చే వరకు కార్మికులు ఓపికతో ఉండాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చామని తెలిపారు. సకల జనుల సమ్మె సమయంలో జీతాలు రాని వారికి రూ. 25 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పారు.ఫెస్టివల్ అడ్వాన్స్ రూ.20 కోట్లు, ఎరియర్స్ రూ.20 కోట్లు చెల్లిస్తామని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపోతే... మునుగోడు ఉప ఎన్నిక ఉన్నందునే ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు వరాలు గుప్పిస్తోందని, ఎన్నిక అయిపోయాక వాళ్లను పట్టించుకునే నాధుడే ఉండడని పలువురు విమర్శిస్తున్నారు.

# యాదాద్రి తీసుకెళ్లి ఓటర్లతో ప్రమాణాలు... టీఆర్ఎస్ పై కేసుకు ఈసీ ఆదేశం

-మొదటి పేజి తరువాయి

తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారిన మునుగోడు ఉప ఎన్నికలకు సంబంధించి అధికార టీఆర్ఎస్ పై కేసు నమోదు చేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మునుగోడుకు చెందిన 300 మంది ఓటర్లను ప్రత్యేక బస్సుల్లో యాదాద్రి తీసుకెళ్లిన టీఆర్ఎస్ నేతలు...ఎన్నికల్లో తాము కారు గుర్తుకే ఓటేస్తామంటూ వారితో ప్రమాణం చేయించారట. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న ఈసీ తన పరిశీలకులతో ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టింది. ఈసీ పరిశీలకుల విచారణలో భాగంగా ఓటర్లను టీఆర్ఎస్ నేతలు బస్సుల్లో యాదాద్రి తీసుకెళ్లడం, అక్కడ ఓటర్లతో ప్రమాణం చేయించిన వైనానికి సంబంధించిన వీడియోలు కూడా లభ్యమయ్యాయి. దీంతో ఈ ఫిర్యాదు నిజమేనని తేల్చిన ఈసీ... ఓటర్లతో ప్రమాణం చేయించిన టీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో కలకలం... చెత్తలో 3 తుపాకులు లభ్యం

-మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నగరంలోని తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో శుక్రవారం కలకలం చోటుచేసుకుంది. అసెంబ్లీ ప్రాంగణంలోని శాసన మండలి భవనానికి ఆనుకుని ఉన్న జూబ్లీ హాల్ పరిసరాల్లో 3 తుపాకులు లభ్యమయ్యాయి. జూబ్లీ హాల్ పరిసరాల్లోని చెత్తను తొలగిస్తుండగా... చెట్ల పొదల్లో ఓ తపంచాతో పాటుగా 2 కంట్రీమేడ్ రివాల్వర్లు బయటపడ్డాయి. దీంతో ఆందోళనకు గురైన సిబ్బంది వెనువెంటనే సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన అక్కడకు చేరుకుని తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వానికి సంబంధించి ఏ ముఖ్య కార్యక్రమం అయినా జూబ్లీ హాల్ వేదికగానే జరిగేది. సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఉన్నత స్థాయి అధికారులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యే వారు. ఇలాంటి ప్రదేశంలో తుపాకులు... అది కూడా చెట్ల పొదల్లో లభించడం గమనార్హం.

# దాసోజు శ్రవణ్ ఒక డైనమిక్ లీడర్

-మొదటి పేజి తరువాయి

శ్రవణ్ కు అభినందనలు తెలిపారు. "కంగ్రాచ్యులేషన్స్" అంటూ ఓ ప్రకటన చేశారు. దాసోజు శ్రవణ్ ఒక డైనమిక్ లీడర్ అని కొనియాడారు. ఎంతో దార్శనికత ఉన్న రాజకీయ నాయకుడు అని, ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజారాజ్యం పార్టీ నుంచి టీఆర్ఎస్ లో చేరారని వెల్లడించారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా సరే, తెలంగాణ కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడ్డారని పవన్ కల్యాణ్ కితాబునిచ్చారు. దాసోజు శ్రవణ్ చిత్తశుద్ధిని ఇకనైనా అందరూ గుర్తిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. నా ప్రియ మిత్రుడు శ్రవణ్ కు భవిష్యత్తులో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

# ఏడ్చే మగాడిని... కాంగ్రెస్ వారిని నమ్మవదు

-మొదటి పేజి తరువాయి

ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి సీఎం కేసీఆర్ డబ్బులు పంపిస్తున్నారన్నారు. ఏడ్చే మగాడిని.. కాంగ్రెస్ పార్టీ వారిని నమ్మవద్దని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ కుమార్తె కవిత, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మధ్య ఆర్థిక పరమైన సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు.

# చేనేత - జౌళి శాఖకు రూ. 5752కోట్లు కేటాయించాం..

-మొదటి పేజి తరువాయి

ఏర్పడిన తర్వాత చేనేత, జౌళి బడ్జెట్ ను రూ. 70 కోట్ల నుంచి రూ. 1200 కోట్లకు పెంచారు. చేనేత, జౌళి శాఖకు ఇప్పటి వరకు రూ. 5,752 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ రంగంపై కేసీఆర్‌కు మొదట్నుంచి అవగాహన ఉంది. దుబ్బాకలో హైస్కూల్‌లో చదువుకున్న సమయంలో పద్మశాలీ ఇంట్లో ఉండేవారు. అప్పట్నుంచే చేనేత కళాకారుల కన్నీళ్ల గురించి కేసీఆర్‌కు తెలుసు. భూదాన్ పోచంపల్లిలో ఒకటే వారంలో ఎనిమిది మంది చేనేత కళాకారులు ఆత్మహత్య చేసుకున్నారు. కేసీఆర్ చలించిపోయి, జోలేపట్టి డబ్బులు సేకరించి, లక్ష రూపాయాల చొప్పున ఇచ్చారు. ఎవరూ చావొద్దు. తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని కుల వృత్తులను కాపాడుకుంటామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పుడు చేనేత కళాకారులను కేసీఆర్ ఆదుకుంటున్నారు. సిరిసిల్లలో కూడా నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. సిరిసిల్ల గోడల మీద రాతలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నారన్నారు. నేతన్న చావొద్దు.. నీ కుటుంబం ఉసురు పోసుకోవద్దని నాటి కలెక్టర్ రాయించి, ఆత్మస్థైర్యం నింపారన్నారు. సిరిసిల్లలో తొమ్మిది మంది నేతలు బలవన్మరణం పాల్పడితే.. వారిని ఆదుకోవాలని నాటి ముఖ్యమంత్రికి కేసీఆర్ లేఖ రాశారు. కానీ స్పందించలేదన్నారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా టీఆర్ఎస్ నుంచి రూ.50లక్షలు ఇచ్చి సూక్ష్మ రుణాలు ఇవ్వండి.. ఆత్మహత్యలు ఆపండి అని కేసీఆర్ నాటి అధికారులను ఆదేశించారని మంత్రి కేటీఆర్ అన్నారు.

# విద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

-మొదటి పేజి తరువాయి

కోర్టు ధిక్కారం కింద చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

దేశంలో ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘటనలను అరికట్టే విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ.. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌ల ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది. ఈ తరహా కేసుల్లో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కేంద్రంతో పాటు ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ పోలీస్ ఉన్నతాధికారుల నుంచి నివేదికలు కోరింది.

# కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు డాక్టర్లు పలు సూచనలు.

- సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తగా మెలగాలి
- వ్యాధి లక్షణాలు వాటి నివారణా పద్ధతులు తెలుసుకోవాలి: డాక్టర్ నవీన్



**(కంది/శుభ తెలంగాణ)**కంది, సంగారెడ్డి జిల్లా కంది మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాములో కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు కరోనా వైరస్ ను గురించి మరియు విద్యార్థుల ఆత్మ పరిరక్షణకై, వ్యాధి లక్షణాలు వాటి నివారణా పద్ధతులు మరియు వాటి లక్షణాలు కొరకై శుక్రవారం విధ్యార్థులలో డాక్టర్ నవీన్ (మెడికల్ ఆపిసర్) డాక్టర్ కల్యాణి (అస్తమ్ లజిస్ట్) ఆధ్వర్యంలో విద్యార్థులకు అపోహ లు మరియు ఆరోగ్య భద్రత సూచనలు అవగాహన గలిగించుటకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ మాట్లాడుతూ కరోనా వైరస్ గురించి అవగాహన వాటి లక్షణాలు,గొంతు మంట,జ్వరం,యునైజ్ అనే ఫీలింగ్ ముక్కు కారటం తలనొప్పి,దగ్గు ఒకరినొకరికి ఎలా వ్యాపిస్తుంది. దగ్గు మరియు తుమ్మడం ద్వారా గాలి,సన్నిహిత పర్సనల్ కాంటాక్ట్,వల్ల చేతులు చేతులు కలపడం వల్ల ఏం జరుగుతుంది. ఆబ్జెక్ట్‌ను తాకడం లేదా దానిపై విసన్‌తో ఉపరితలం తాకడం, ఆపై మీ నెలను తాకడం.మీ చేతులు కడుక్కోవడానికి ముందు ఏం చేయాలి.వైరల్ డెస్కేస్ గురించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కోసం చర్చించలన్నారు . ముఖ్యంగా "డెంగ్యూ".డెంగ్యూ జ్వరం డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాల దోమ యొక్క వ్యాధి యొక్క ప్రసారం నివారణ ముందు జాగ్రత్తలు ఎలా పాటించాలి.డెంగ్యూ నివారణ సందేశాన్ని ఇతరులకు వ్యాప్తి చేయడం ఆరోగ్యకరమైన చిట్కాలు వాటి నివారణలు తెలియజేస్తు ,విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రతకు అనేక చట్టాలున్నాయన్నారు. అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జైభూనిస ,(ఎస్ ఓ) ఎం, మంజుల (ఏ. ఎన్,ఎం), రఫియ సుల్తానా,(బాయో సైన్స్) కాశీపుర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు, కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ , తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో గెలుపు నాదే..



ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏపాల్ మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేది తానేనని ధీమాని వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీ మూడు ప్రధాన పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికే టికెట్లు ఇచ్చాయని%%% ఇతర సామాజికవర్గాలను పట్టించుకోలేదని విమర్శించారు. తాను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసినప్పుడు కూడా ఆయన అనుచరులు జై కేఏ పాల్ అన్నారని చెప్పారు. ఉంగరం గుర్తుకే మన ఓటు అంటూ మునుగోడు ప్రజలు నినదిస్తున్నారని అన్నారు. తాను గెలిచిన ఆరు నెలల్లోనే ఒక యూనివర్శిటీ, ఒక కాలేజీ, ఒక హాస్పిటల్ కట్టిస్తానని చెప్పారు. మండలానికి వెయ్యి ఉద్యోగాలను ఇప్పిస్తానని తెలిపారు. తమకున్న హెలికాప్టర్ గుర్తు ఎవరికో ఇచ్చారని%%% అందుకే రిటర్నింగ్ ఆఫీసర్ ను తాను శపించానని, దీంతో, ఆయనపై వేటు వేశారని చెప్పారు. మునుగోడులో పోటీ చేస్తున్న 27 మంది అభ్యర్థులు తనకు పూర్తి మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు డిపాజిట్ రాదని ఇప్పటికే తేలిపోయిందని%%% బీజేపీకి, టీఆర్ఎస్ కు డిపాజిట్లు వస్తాయా, లేదా అనే విషయం త్వరలోనే తేలుతుందన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల మద్దతు తనకే ఉందని తెలిపారు. మునుగోడు ప్రజలు ఉచిత విద్య, వైద్యం అందిస్తానని చెప్పారు.

# గవర్నర్.. మళ్లీ కెలికేశారు.. కేసీఆర్పై కామెంట్స్



తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ టీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య కోల్డ్వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. గవర్నర్ తమిళిసై ఇప్పటికే పలు సందర్భాల్లో కేసీఆర్ సర్కార్పై బహిరంగంగానే విమర్శలు చేశారు.

నేపథ్యంలో తాజాగా తమిళిసై మరోసారి తెలంగాణ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. తమిళిసై మాట్లాడుతూ.. తెలంగాణలో వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో నేను పర్యటించగానే.. సీఎం కేసీఆర్ వరద ఎఫెక్ట్ ఉన్న ప్రాంతాలకు తరలివెళ్లారు అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు సీఎంను రప్పించిన చరిత్ర నాది. ఏనాడు నేను అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు%----% అన్నారు. రాజ్భవన్లో తనకయ్యే ఖర్చును మొత్తం తానే భరిస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ప్రతినెలా తనకయ్యే ఖర్చును తానే సొంతంగా చెల్లిస్తున్నానని ప్రభుత్వ సొమ్మును ఉపయోగించుకోవడం లేదని స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున తనని జెండా ఆవిష్కరించనివ్వలేదని ప్రసంగం కూడా చేయనివ్వలేదని గవర్నర్ తమిళిసై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తన పని తాను చేసుకుంటూ పోతున్నానని అన్నారు. గవర్నర్గా తనకి అధికారం ఉన్నా ప్రత్యేక విమానాన్ని తన ప్రయాణానికి ఉపయోగించలేదని తెలిపారు. మరి గవర్నర్ వ్యాఖ్యలపై.. ప్రభుత్వం ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

# కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరిన స్వామి గౌడ్, దాసోజు శ్రవణ్

-మొదటి పేజి తరువాయి

తన సొంత గూటికి చేరుకున్నారు. ఇక దాసోజు శ్రవణ్ 3 నెలల క్రితమే కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి చేరారు. బీజేపీలోకి వెళ్లిన నెలల వ్యవధిలోనే ఆ పార్టీకి దాసోజు గుడ్ బై చెప్పడం గమనార్హం.

# డీఏవీ స్కూల్ గుర్తింపును రద్దు చేయండి

-మొదటి పేజి తరువాయి

పాఠశాల విద్యా శాఖ సంచాలకులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, పోలీస్ విభాగంలో మహిళల భద్రతను పర్యవేక్షిస్తున్న డీఐజీ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ కమిటీ తన నివేదికను వారం రోజుల్లోగా అందిస్తుందని వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా విద్యార్థుల భద్రతకు సంభందించి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు- తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యతపై ఆయా పాఠశాలల యాజమాన్యాల నుంచి హామీపత్రం తీసుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

# వరుసబెట్టి బీజేపీ నుంచి టీఆర్ఎస్ లోకి..

ఢిల్లీకి వెళ్లి 10 రోజుల పాటు ఏం చేశాడో తెలియదు కానీ.. హైదరాబాద్ రాగానే తెలంగాణ రాజకీయాలను ఓ కుదుపు కుదిపేస్తున్నారు కేసీఆర్. తన పాత తప్పులన్నీ సరిదిద్దుకుంటున్నారు. టీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయిన ఉద్యమకారులందరినీ తిరిగి తనే స్వయంగా ఫోన్లు చేసి మరీ రప్పించి వారి రాజకీయ భవిష్యత్ పై హామీలిస్తున్నారు. దీంతో వరుసబెట్టి బీజేపీలోకి వెళ్లిన నేతలంతా తిరిగి టీఆర్ఎస్ లో చేరుతున్నారు. కొద్దిసేపటి క్రితమే బీజేపీకి రాజీనామా చేసిన దాసోజు శ్రవణ్ టీఆర్ఎస్ లో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ సాయంత్రం కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇక ఆయన బీజేపీ విధానాలను.. మునుగోడులో డబ్బులు వెదజల్లుతున్న బీజేపీ తీరును.. నాయకత్వ లోపంతో బండి సంజయ్ విధానాలను ప్రశ్నిస్తూ రాజీనామా లేఖలో సంచలన బాంబులు బీజేపీపై వేశాడు.

ఇక దాసోజు శ్రవణ్ రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే మరో సీనియర్ నేత స్వామిగౌడ్ సైతం బీజేపీకి గుడ్ బై చెప్పారు. ఆయన కూడా బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడికి లేఖ పంపారు. కాసేపట్లోనే కేటీఆర్ సమక్షంలో స్వామిగౌడ్ కారెక్కనున్నారు. ఒకే రోజు ఇద్దరు టీఆర్ఎస్ లో చేరడం వెనుక కేసీఆర్ మాస్టర్ మైండ్ ఉన్నట్టు తెలిసింది. ఈ ఉదయం నుంచి టీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయిన దాసోజు శ్రవణ్ స్వామిగౌడ్ జితేందర్ రెడ్డి లాంటి వారికి కేసీఆర్ స్వయంగా ఫోన్లు చేసి కలిసి తిరిగి పనిచేద్దాం అని పిలుపునిచ్చినట్టు తెలిసింది.

దీంతో వారందరూ మనసు మార్చుకొని తిరిగి టీఆర్ఎస్ లో చేరేందుకు ఓకే అన్నారు. ప్రగతి భవన్ వచ్చి మరీ టీఆర్ఎస్ లో చేరారు. ఇప్పటికే దాసోజు శ్రవణ్ చేరిపోగా.. స్వామిగౌడ్ చేరడానికి రెడీ అయ్యారు. జితేందర్ రెడ్డిది క్లారిటీ రావాల్సి ఉంది. బీజేపీని ఓడించాలంటే మంచి బలమైన నేతలు.. బలమైన వాయిస్ ఉన్న వ్యక్తుల అవసరం టీఆర్ఎస్ కు ఉంది. అందుకే కేసీఆర్ తిరిగి ఉద్యమకారులకే పట్టం కట్టాలని నిర్ణయించారు. అందుకే బీజేపీలో చేరిన ఉద్యమకారులకు ఫోన్లు చేసి మరీ తిరిగి కారెక్కిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల వేళ ఈ పరిణామం బీజేపీకి గట్టి షాక్ లా మారగా.. కేసీఆర్ వ్యూహాలకు టీఆర్ఎస్ లో జోష్ నెలకొంది.

# న్యూడెమోక్రసీ మద్దతు కోరిన కొత్తూరు పోడు రైతులు

పోడు భూముల సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల గురించి తెలుసుకొని, తమ పోడు భూముల సమస్య పరిష్కారం కోసం, తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ.. శుక్రవారం కురవపల్లి కొత్తూరు పోడు రైతులు న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి , ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లును కలిసి వారి పోడు భూముల సమస్యను వివరించారు. గత అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములను ఫారెస్ట్ వారు హరితహారం పథకంలో భాగంగా, భూమి చుట్టూ కందకం తీసి, స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారని, తాము దానికి అంగీకరించకపోవడంతో గతంలో ఫారెస్ట్ అధికారులు మాపై కేసులు పెట్టారని వారు తెలిపారు. ఈ సమస్యపై ఐటిడిఓ పిఓ గారికి, అశ్వాపురం మండల తాసిల్దార్ గారికి దరఖాస్తు చేసుకున్నామని, గత సంవత్సరం ఐటిడిఏ నుండి ఈ భూములు జాయింట్ సర్వే చేయాలని రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారని, దాని ప్రకారం జాయింట్ సర్వే చేసి, సాగులో ఉన్న గిరిజనులందరూ అర్హులేనని మండల తాసిల్దార్ గారు సర్టిఫై చేశారని , పోడు పట్టా హక్కు కోసం ఎఫ్ ఆర్ సి కమిటీ లో కూడా దరఖాస్తు చేశామని ఇప్పుడు సర్వే చేసే విషయంలో సందిగ్ధంలో పెడుతున్నారని తమ సమస్యను న్యూడెమోక్రసీ నాయకులకు తెలిపారు.



న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి మాట్లాడుతూ.. తమ పార్టీ తరఫున వారి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతామని తెలిపారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే న్యాయపరంగా , చట్టపరంగా వారికున్న హక్కులను రక్షించుకునేందుకు వారికి మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. న్యూడెమోక్రసీ నాయకులను కలిసిన వారిలో కనితి భూపతి , వంక రామయ్య , సోందే ముత్తయ్య , పాయం పొట్టేయ్య, సోందే రాములు , పాయం కృష్ణ, గొంది రామారావు, మెస్స తిరుపతమ్మ , సోందే గోపమ్మ , పైద భద్రయ్య , సోది బోడయ్య , గొంది లక్ష్మి , జోగ సుక్కమ్మ, కీసరి లక్ష్మి, వంక రవి , మెస్స కాంతారావు , వంక రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ కబ్జాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ లోని బస్ డిపో ప్రధాన రహ దారి , మరియు సుమారు 8-10 కాలనీకు ప్రాధాన రహదారిని ఆక్రమించి కృష్ణవేణి హాస్పిటల్ వారు వారి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నారని 2,3రోజుల క్రితమే అధికారులకి తెలియజేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, భాజపా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మరో సారి హాస్పటల్ నిర్మాణ పనులను పర్యవేక్షించి స్వయంగా వారే రోడ్ కొలతలను చూసారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 30ఫీట్లు ఉండవలసిన రోడ్ 20ఫీట్లు కూడా సరిగా లేకపోవడం తో కాలనీ వాసులకు రోజు పద్దులకొద్ది నిత్యం తిరిగే బసులకు ఇబ్బందిగా మారిందని కావున అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే హాస్పిటల్ ఎదుటి కూర్చుంటామని వారు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారులు పాదయాత్ర



మండల పరిధిలోని కుర్నవల్లి కి చెందిన అయ్యప్ప మాలధారులు శుక్రవారం నెమలి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేశారు,గ్రామంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రఖ్యాతి గాంచిన శ్రీకృష్ణ దేవాలయం నెమలికి 11 మంది అయ్యప్ప మాల దారులు పాదయాత్ర చేపట్టగా దేవాలయ చైర్మన్ అన్నం కోట రెడ్డి పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా నెమలి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ముగించారు,కార్యక్రమంలో గురు స్వాములు గుర్రాల రమణారెడ్డి,అన్నం వెంకటేశ్వర రెడ్డి, ఐలూరి బిక్షంరెడ్డి, జంపాల రమణ,సురం మంగమ్మ,వెంకట కృష్ణ, తిరుమల రావు,సతీష్ రెడ్డి, ఉన్నారు.

# వాసవీ క్లబ్ ప్రజ్ఞ వేదిక ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు



నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలంటే వాళ్లకు ఉన్నటువంటి కళా నైపుణ్యం, ప్రతిభను చాటి చెప్పటానికి సరైన వేదికలు ఎంతో ఉపయోగపడతాయి అటువంటి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక రైతు వేదికలో వాసవి క్లబ్ ప్రజ్ఞా వేదిక ఆధ్వర్యంలో ప్రవీణ్ సారథ్యంలో శుక్రవారం నిర్వహించారు.

మొదటిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

భగవద్గీత మొదటి అధ్యాయం పట నం, డ్రాయింగ్ పోటీలు పలు పాఠశాలకు చెందిన విద్యార్థులకు నైపుణ్య పోటీలు నిర్వాహకులు నిర్వహించారు...

విజేతలకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రవీణ్ తెలియజేశారు...

భగవద్గీత లోఅన్నిటికీ సమాధానం ఉంటుందని, నేటి బాలలకు భగవద్గీత గురించి తెలియజేయడం ఎంతైనా అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు వల్ల విద్యార్థుల్లో పోటీ తత్వం వారి టాలెంటు చాటు చెప్పుకునే అవకాశాలు ఉంటాయని వక్తలు పేర్కొన్నారు...

# పోలీసుల అమరవీరులకు నివాళి

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా శ్రీ సాయి కృష్ణ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యర్యంలో ఈ వేడుకను జరుపుకుంటున్నాము. ముందుగా సంఘం అధ్యక్షులు, దోసపాటి నరసయ్య సాయుధ పోరాట సమరయోధులైనటువంటి అమరవీరులలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి తొలుత పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా నరసయ్య మాట్లాడుతూ వీధి నిర్వహణలో తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలను రక్షించే ఉన్నత వృత్తి పోలీసులది. తమ కర్తవ్య నిర్వహణలో భాగంగా ప్రాణ త్యాగం చేసిన పోలీసుల అమరవీరుల త్యాగాన్ని గర్వించుకునే రోజు ఇది. వీధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన వారికి ప్రసంసా పత్రం, మెడల్, అందించి గౌరవిస్తారు. ఒక నీవేదిక ప్రకారం దేశంలో ప్రతి ఏడాది సగటున 1043 మంది పోలీసులునెరస్తులను పట్టుకోవడంలో, ఉగ్రవాదులు, తీవ్రవాదులతో జరిగే పోరాటాలలో ఎంతో మంది మరణిస్తూ




వుంటారు. ప్రజల ప్రాణాలను, ఆస్తులను, చట్టాలను కాపాడడంలో వారి త్యాగాలు వెలకట్టలేనివి. కావున మనమందరం పోలీసుల త్యాగాలను గుర్తిదాము, గౌరవిద్దాము, వీధి నిర్వహణలో వారికీ సహకరిద్దాం అని అమరవీరులకు ఇవే మా ఘన నివాళులు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు మద్దిశెట్టి భారతి, షేక్ నాగూర్ బి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన స్విమ్మింగ్ ఫూల్ ప్రారంభం


- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఫేస్ 4 నందు దాదాపు 4 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను శుక్రవారం రోజు ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం నందు అనేక పార్కులు చేయడం జరిగిందని తెలిపారు. యువకుల కోసం క్రీడా మైదానాలు ఎర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గతంలో రెడ్ ట్యాంక్ దగ్గర నూతనంగా స్విమ్మింగ్ ఫూల్ నిర్మించి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు.అలాగే హస్తినపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లేవ్ నందు కూడా స్విమ్మింగ్ ఫూల్ నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అంటే స్విమ్మింగ్ మంచి వ్యాయాయం అని తెలిపారు.అతి త్వరలో పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి స్విమ్మింగ్ ఫూల్ వస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, నాయకులు సంజయ్, ఆనంద్ రాజ్,రాజు,జైపాల్ రెడ్డి,పొగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూసుకుంట్లకు మద్దతు ఇంటింటి ప్రచారం

**జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్**



మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదబాద్ గ్రాములో కారు గుర్తు పై ఓటు వేసి తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని ర్యాలీ గా బయలుదేరి ఇంటింటి ప్రచారం నిర్వహించిన గ్రామ ఇంచార్జ్ సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ ఎ రజాక్.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి,ఎంపీటీసీ శీరంశెట్టి వెంకన్న, లీగల్ సెల్ నాయకులు జిలకర చంద్రమౌళి, టిఆర్ఎస్వి కేయూ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులు దగ్గుల వినోద్ యాదవ్ , రాజు, మరియు స్థానిక సర్పంచ్ సునీత /ప్రముఖ రెడ్డి,ఉప సర్పంచ్ మాధురి/సమర సింహారెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పాపయ్య యాదవ్, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి,బుజంగా రెడ్డి,శంకర్, నరేందర్,నవీన్,రఘువరుణ్ సిపిఐ నాయకులు అంజయ్య ,ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల వ్యాపారికి గొడుగు వితరణ

**హైదరాబాద్ అక్టోబర్ 21గోదావరి):** తల్లాడ లో పండ్ల వ్యాపారిని మాణిక్యమ్మ కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిస్టిక్ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు సహకారంతో గొడుగు ను అందజేశారు,ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జవ్వాజి నగేష్,అనుమోలు సర్వేశ్వరరావు,కర్నాటి లక్ష్మా రెడ్డి,నంబూరు కనక దుర్గా ప్రసాద్,శ్రీనివాసరావు,బాబు,పసుమర్తి మురళి,కాశీవిశ్వనాధం,రామకృష్ణ,వేమిశెట్టి నాగసంతోష్, బుస్సా చైతన్య,గుండా జనార్దన్,అనుమోలు సతీష్,శ్రీనివాస చారి తదితరులు పాల్గున్నారు.

# మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు ఖాయం



- అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతో సాధ్యం
- ఇబ్రహీంపట్నం టి.పి.సి.సి కార్యదర్శి,చౌటుప్పల్ క్లస్టర్ ఇంచార్జ్ కొత్తకుర్మ శివకుమార్
- జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు,తుర్కయాంజల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా

మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి విజయం సాధిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ టి.పి.సి.సి కార్యదర్శి,చౌటుప్పల్ క్లస్టర్ ఇంచార్జ్ కొత్తకుర్మ శివకుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొత్తకుర్మ శివకుమార్ గారితో కలిసి ప్రచారం పాల్గొన్న జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు,తుర్కయాంజల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఈ సంధర్బంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అలాగే పాల్వాయి స్రవంతి తండ్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మునుగోడుకు చేసిన సేవను కొనియాడారు.మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలెవ్వరు కూడా నమ్మే పరిస్థితిలో లేరని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీవైపే ఉందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం మోగించబోతుందని పేర్కొన్నారు. ఏది ఏమైనా మునుగోడు ఉపఎన్నికల్లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఘన విజయం సాధింస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మడుగుళ్ల జంగయ్య, ఎమ్మెస్ కమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్,సైదులు, శివ,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూముల సర్వేలో పాల్గొన్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ సభ్యులు . ఉ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగాకాంతారావు ఆదేశాల మేరకు ఈరోజు ఉప్పుసాక పంచాయతీ పరిధిలో ఒడ్డు గూడెం గ్రామంలో భూముల సర్వేలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వేలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి సహాయ సహకారాలు అందించడంతో పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత . ..ఈ సందర్భంగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ ...

పోడు భూమలు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయని అన్నారు పోడు సాగుదారులకు హక్కు కలుగుతుంది అన్నారు .అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తారని పట్టాలు వచ్చిన రైతులకు రైతుబంధు పథకం అమలు చేయడం జరుగుతుంది అన్నారు . పోడు భూముల సమస్య పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగాకాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని అనేకసార్లు సమస్యలను సీఎం కి వివరించడం జరిగింది . దీంతో సీఎం కేసీఆర్ గారు నిర్ణయం ప్రకారం పోడు సర్వే జరుగుతుందన్నారు .త్వరలోనే సర్వే పూర్తి అవుతుందని పోడు సాగుదారులు ధైర్యంగా ఉండాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్ గారు, గ్రామ పెద్దలు నాగయ్య గారు ,గోపీ కృష్ణ, ప్రబాకర్. సుధాకర్, రాంబాబు, సక,దానియేల, ఏఫ్ఆర్ సి కమిటీ సభ్యులు, అటవీశాఖ అధికారులు. గ్రామ పెద్దలు. గ్రామస్తులు,బి ఆర్ స్ పార్టీ నాయకులు. కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు ..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
22 అక్టోబర్ 2022
www.subhatelangana.in


# జిల్లాలో అక్రమ రవాణా కట్టడికి పటిష్ట చర్యలు :
## ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్

- స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ
- అక్రమ రవాణా నివారణ లక్ష్యంగా ఎస్ఈబి టోల్ఫ్రీ నంబర్ 14500 తో గోడపత్రికల ఆవిష్కరణ
- జిల్లాలో అసాంఘీక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఎస్ఈబి టోల్ఫ్రీ నంబర్ 14500 ద్వారా ఫిర్యాదు చెయ్యండి: జిల్లా ఎస్పీ




జిల్లాలో నాటు సారా నిర్మూలన, గంజాయి, గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, అక్రమ మద్యం మరియు ఇసుక రవాణా కట్టడిపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో ఎస్పీ గారు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు జిల్లాలోని SEB పోలీస్ స్టేషన్ లో కేసుల నమోదు, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలపై ఆరా తీసి ఆయా కేసులకు సంబంధించి ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసి, ఛార్జ్ షీట్ వేయాలని, పలు కేసుల్లో జప్తు చేసిన వాహనాలకు త్వరగా ఆక్షన్ నిర్వహించాలని అధికారులకు ఎస్పీ గారు ఆదేశించారు. వివిధ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే మార్గాలపై దిశా నిర్దేశాలు చేశారు.

ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అక్రమ మార్గాల ద్వారా రవాణా చేస్తున్న మద్యంను కట్టడి చేయాలని, ప్రజారోగ్యలతో చెలగాటమాడే నాటుసారా తయారీ నిర్మూలించే దిశగా స్థానిక పోలీసుల సమన్వయంతో నిరంతర దాడులు చేపట్టాలని, అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాల విక్రయంకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా సమాచార, నిఘా వ్యవస్థలను పటిష్టపరుచుకోవాలని, అక్రమ మద్యం తయారీ, అక్రమ ఇసుక రవాణా, మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం వంటి నేరాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవనే సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

అక్రమ రవాణా నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన ఎస్ఈబి టోల్ఫ్రీ నంబర్ 14500, డ్రగ్స్ మరియు మత్తు పదార్ధాలు వలన కలిగే అనర్ధాలను వాల్ పోస్టర్లను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.యస్ గారు మరియు SEB అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అక్రమ మద్యం, గంజాయి, నాటుసారా, అక్రమ ఇసుక, నిషేధిత మత్తుపదార్ధాల రవాణా మరియు పేకాట, కోళ్ల పందేలు వంటి అసాంఘిక కార్యక్రమాలపై ఫిర్యాదు చేయటకు ఈ టోల్ఫ్రీ నంబర్ ను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.

సమాజ శ్రేయస్సుకు ముప్పుగా మారిన అక్రమ మద్యం, బెల్ట్ షాప్ లు, గంజాయి,పేకాట, నాటుసారా, అక్రమ ఇసుక రవాణా, నిషేధిత మత్తుపదార్ధాలు అమ్మకం వంటి అసాంఘిక కార్యక్రమాలపై పోలీస్ మరియు %ాజుదీ% శాఖలు కలిసి ఉక్కుపాదం మోపుతున్నాయని, జిల్లాలో వాటిని నిర్మూలించుటకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు ఏడుగురు వ్యక్తులపై %ూణ% యాక్ట్ అమలు చేసి జైలు కూడా పంపటం జరిగిందని, ఎక్సటర్నమెంట్ యాక్టు కింద ముగ్గురు వ్యక్తులను జిల్లా బహిష్కరణ చేశామని, జిల్లాలో నాటుసారా తయారీ ఉన్న గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా మార్చేందుకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మరియు స్థానిక పోలీసు అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ SEB శ్రీ యన్. సూర్యచంద్ర రావు గారు, SEB ES శ్రీ A.అవులయ్య, DSB DSP బి.మరియదాసు, SEB అధికారులు శ్రీనివాసులు నాయుడు, యం.సుధీర్ బాబు గారు, SEB సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# తాటిపర్తి తాటికుంట మైసమ్మ విగ్రహాన్ని అపహరించిన దొంగలు





తాటికుంట మైసమ్మ తల్లి దేవాలయంలోని విగ్రహం



యాచారం మండలంలోని తాడిపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలోని అత్యంత మహిమ గలిగిన తాటికుంట మైసమ్మ తల్లిని విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు వివరాల్లోకి వెళితే...

గురువారం నాడు అమ్మవారి వద్దకు వచ్చే భక్తులు చూసేసరికి అమ్మవారి విగ్రహము కనిపించలేదు వెంటనే స్థానికులకు సమాచారం అందించారు అమ్మవారి విగ్రహం లేదని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దూస రమేష్ శుక్రవారం ఉదయం 7 గంటలకు అమ్మవారి వద్దకు కాలినడక ద్వారా గ్రామస్తులతోపాటువెళ్లి అక్కడ పరిశీలించగా,అక్కడ అమ్మవారి విగ్రహాన్ని లేదు అంటే దొంగలు అపహరించారు అని తేటతెల్లమయింది. సర్పంచ్ అటవీ ప్రాంత అధికారులకు సమాచారం ఇవ్వగా దాంతో అక్కడున్న ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వినోద్, వాచర్ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని తగిన ఫోటోలు తీసుకుని వెళ్లారు ఈ విధంగా స్థానిక పోలీస్ స్టేషన్ యాచారం యందు అట్టి సంఘటన పైన రాతపూర్వకంగా కంప్లైంట్ ను సర్పంచ్ మరియు ఫారెస్ట్ అధికారులు ఇచ్చారు. దాంతో అక్కడ ఉన్న ఎక్స్ క్లూజివ్ అధికారులు సాయంత్రం నాలుగు గంటలకు వచ్చి అమ్మవారి గుడి వద్ద పరిశీలన చేసుకుని వెళ్లారు.ఆలయ పరిసర ప్రాంతాలు మరియు వచ్చేటటువంటి భక్తుల సౌకర్యాలు అన్నిటిని ఫారెస్ట్ ఆధ్వర్యంలో జరిగేవి కనుక అక్కడ జరిగినటువంటి సంఘటన ఫారెస్ట్ వాళ్లే బాధ్యతలు తీసుకుంటూ అమ్మవారి విగ్రహాన్ని దొంగిలించిన వారిని ఛేదించాలని పోలీస్ స్టేషన్ వారిని మరియు ఫారెస్ట్ అధికారులకను ప్రజలు డిమాండ్ చేయడం జరుగుతుంది.

తాడిపర్తి గ్రామ సర్పంచ్ దూసరమేష్ మాట్లాడుతూ
తాటికుంట మైసమ్మ దేవాలయం లో బుధవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని దుండగులు అమ్మవారి విగ్రహం ఆపహారించడం జరిగింది. దేవాలయం లో ఉన్న సి.సి కెమెరా లను ధ్వంసం చేసి మరి అమ్మవారి విగ్రహాన్ని అపహరించారు. గతం లో కూడా అమ్మవారి హుండీ నీ ఎత్తుకెళ్లారు. ఇన్ని జరుగుతున్న కానీ అధికారులు ఎం పట్టించుకోవడం లేదు. తక్షణమే అధికారులు స్పందించి దుండగులను పట్టుకోవాలి. దీనిపై పూర్తి బాధ్యత ఫారెస్ట్ అధికారులదే గ్రామ సర్పంచ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామని దొంగలని కఠినంగా శిక్షించాలని అలాగే మరొకసారి ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు.

## ప్రభుత్వం అటవీ శాఖ అధికారులదే బాధ్యత
### యాచారం మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్



యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ రెవెన్యూ సంబంధించిన తాటికుంట మైసమ్మ అమ్మవారి విగ్రహం దొంగిలింపు ప్రభుత్వం అధికారులు, అటవీ అధికారుల దే బాధ్యత, గతం లో చాలా సార్లు హుండీ డబ్బులు దొంగిలించిన పట్టించుకోని అధికారులు,అసలు ఎవరి అసమర్ధత ఇది? లేక ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవరించడం వెనుక ఇంకా ఏమైనా మతలబు ఉందా? ఖచ్చితంగా పోలీస్ వారు, ఫారెస్ట్ అధికారులు రేపటి లోగ విగ్రహం దొంగలను పట్టుకొని విగ్రహం తేకపోత, భారతీయ జనతా పార్టీ యాచారం మండల శాఖ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం, హిందూ దేవతలు విగ్రహాలు పోతు ఉంటే చూస్తూ ఊరుకునేది లేదు, ఇది ఖచ్చితంగా ప్రభుత్వం పని, ఎందుకంటే ఇక్కడ ఫార్మాసిటీ ఎలాంటి అడ్డంకి ఉండకూడదని ఈ విధంగా చేస్తుంది అని దాదాపు అర్థం అవుతుంది.రేపటి లోగ విగ్రహం తో పాటు దొంగలను పట్టుకొని జైలుకు పంపాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తమని తెలిపారు.


# మందమర్రి ఏరియా వర్క్ షాప్ ను సందర్శించిన రక్షణ తనిఖీ బృందం

**హైదరాబాద్ అక్టోబర్ 21గోదావరి):** మందమర్రి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ ను శుక్రవారం సందర్శించిన రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జి. సూర్య కుమార్ జిఎం ( ఈ అండ్ ఎం) అండర్ గ్రౌండ్, ఏరియా ఇంచార్జి జి.ఎం కృష్ణా రావు ఈ సందర్భంగా వర్క్ షాప్ డి వై జి ఎం నరసింహ రాజు, వర్క్ షాప్ సిబ్బంది రక్షణ తనిఖీ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వివిధ శాఖలలో రక్షణ తో పని చేసి ఉత్తమ ఉద్యోగులు గా ఎంపికైన వారికి బహుమతులు అనంతరం కమ్యూనికేషన్ సెల్ కళాకారులు ప్రదర్శించిన యమ భూలోక యాత్ర అనే లఘు నాటిక చూసి కళాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ ఏజీఎం (ఈఎం) రామమూర్తి రక్షణ తనిఖీ బృందం సభ్యులు అధికారులు ఉద్యోగులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చింతగట్టు క్యాంపులో జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ సేవలు

హనుమకొండ జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని హుస్నేన్నర్తి మండలం చింతగట్టు క్యాంపుకు మార్చినట్లు ఉప్పర వాన కమిషనర్ పురుషోత్తం తెలిపారు. శుక్రవారం నేటి నుంచి ప్రజల సౌకర్యార్థం హనుమకొండ జిల్లా రవాణా కార్యాలయం చింతగట్టు క్యాంపులో వస్తాయని తెలిపారు. కార్యకలాపాలు పూర్తిస్థాయిలో కొనసాగుతాయన్నారు. ప్రజలందరూ రవాణా శాఖ సేవలకై చింతగట్టు క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు

## ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ రూ.20,000 ఆర్థిక సహాయం



బాలవికాస ఆధ్వర్యంలో ఈనెల 29న వర్ధన్నపేట సెంటర్లో అనాధ వృద్ధుల నిత్యావసరాల సమిత్తం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశానుసారం ఆరుగురు గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపాయలు 20,000 చెక్కుని ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరీ ఆరూరి విశాల్ అందజేశారు

## భారత్ జోడోయాత్రను విజయవంతం చేయాలి.

- మాజీ ఎంపీ బలరాం నాయక్.



మహబూబా జిల్లా గూడూరు మండలంలో భారత్ జోడో యాత్రపై గూడూరు మండలం కాంగ్రెస్ శ్రేణులకు మాజీ ఎంపీ బలరాం.నాయక్ సూచనల మేరకు రాహుల్ గాంధీ ప్రారంభించిన జోడయాత్రలో అందరూ పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరుకావాలని బలరాం నాయక్ కొనియాడారు. అదేవిధంగా గూడూరు ఆర్టిసి ప్రాంగణంలో దీపావళి టపాకాయల షాప్ ను ప్రారంభించి దీపావళి రోజు కాల్చే టపాసుల తో అప్రమత్తంగా ఉండాలని దూరంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పెద్ద తారతమ్యం లేకుండా జరుపుకునే ఈ పండుగ లో భాగంగా టపాకాసులు పేల్చడం వల్ల ప్రమాదాలకు చేరుకోవద్దని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి.స్వామి, ఉప సర్పంచ్ శివరాత్రి.సంపత్, సీనియర్ నాయకులు ఎండి .పాషా, వార్డ్ మెంబెర్.వాంకుడోత్.కొమ్మాలు, మల్లేష్ ,సతీష్ ,జన్ను.రాజు హెచ్చు.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలు
### ఏసీబీ ఎడ్ల మహేష్






మందమర్రి పోలీస్ స్టేషన్ ప్రాంతం లోని అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం బెల్లంపల్లి ఏసీపీ ఏడ్ల మహేష్, సీఐ ప్రమోద్ రావు ఇతర పోలీసు అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎడ్ల మహేష్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.అక్టోబర్ 21 జాతీయ పోలీస్ చరిత్రలో ఎర్రని అక్షరాలతో లిఖించబడిన రోజన్నారు, 62 సంవత్సరాల క్రితం ఈరోజు భారత సరిహద్దుల్లో పహారా కాస్తున్న మన పోలీసు దళాలపై చైనీయులు దాడి చేశారు. ఈ ప్రదేశాన్ని హాట్ స్ప్రింగ్ గా పిలవబడుతుందని తెలిపారు. ఈ ప్రదేశం లడక్ సమీపంలో అక్షయ చిన్ ప్రాంతంలో 19 అడుగుల ఎత్తులో ఉందని, 1959 వ సంవత్సరంలో భారత్ - చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ప్రజల క్షేమం సంరక్షణార్థం పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ ప్రమోద్ రావు, మందమర్రి ఎస్సై చంద్రకుమార్ సర్కిల్ ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com